నవరాత్రులు సజావుగా జరిగేలా చర్యలు

సీపీ సుధీర్‌బాబు

లింగోజిగూడ: నవరాత్రులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని రాచకొండ కమిషనర్‌ సుధీర్‌బాబు తెలిపారు. సరూర్‌నగర్‌ మినీ ట్యాంక్‌ బండ్‌పై వినాయక నిమజ్జన ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సరూర్‌నగర్‌ మినీ ట్యాంక్‌ బండ్‌పై నిమజ్జనం కోసం 8 క్రేన్లు అందుబాటులో ఉంచామని వివిధ శాఖల అధికారుల సహకారంతో తాగునీరు బారికేడ్లు, లైటింగ్‌, గజ ఈతగాళ్ల సౌకర్యాలు కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితి పరిశీలించేందుకు పోలీస్‌ చెక్‌ పోస్టులు, 55 సీసీ కెమెరాలను సిద్ధం చేశామని అన్ని శాఖల అధికారులతో కలిసి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఎల్‌బీనగర్‌ డీసీపీ ప్రవీణ్‌కుమార్‌, ఏసీపీ కృష్ణయ్య, జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్‌ డీసీ సుజాత ఉన్నారు.


మినీ ట్యాంక్‌ బండ్‌పై ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం


కవులు, కవయిత్రుల వేషధారణలో విద్యార్థులు

మన్సూరాబాద్‌: శ్రీచైతన్య పాఠశాలలో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు తెలంగాణ భాషా కవులు, కవయిత్రుల వేషధారణ, తెలంగాణ సాంప్రదాయ వేషధారణలు అలరించారు. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్‌ హాజరై తెలుగు భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా తెలంగాణ భాషా ఉద్యమకర్తగా కాళోజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్‌ ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, జోనల్‌ కో ఆర్డినేటర్‌ రఘువంశీ, డీన్‌ రత్నం, ప్రిన్సిపాల్‌ అనుపమ పాల్గొన్నారు.

హస్తినాపురంలో..

హస్తినాపురం: తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించి వారి దీవెనలు పొందాలని హస్తినాపురం బ్రాంచీ రవీంద్రభారతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలా అన్నారు. హస్తినాపురంలోని పాఠశాలలో సోమవారం పేరెంట్స్‌ డే సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలను కడిగారు. ఈ సందర్భంగా బ్యూలా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాత పద్ధతులను అనుసరిస్తూ పాత విలువలను ఆచరిస్తూ కొత్త విద్యా పద్ధతులను పాటిస్తూ విద్యార్థుల నవ చైతన్యానికి నూతన వికాసానికి పాటు పడుతున్నామన్నారు.



మాన్సూన్‌ బృందాలు..
ఎక్కడున్నారు మీరు?

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోనేందుకు ఏర్పాటు చేసిన మాన్సూన్‌ బృందాలు పత్తాలేకుండా పోయాయి. కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే ఈ బృందాలను ఇంజినీరింగ్‌ అధికారులు ఏర్పాటు చేశారని పలువురు విమర్శిస్తున్నారు. మూడు సర్కిళ్ల పరిధిలోని డివిజన్‌కు ఒక్కో బృందం చొప్పున 13 డివిజన్లకు 13 బృందాలను కేటాయించారు. ప్రధాన రహదారిలలో నీరు నిలుస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, శివారు కాలనీలలో అధికంగా మట్టి రోడ్లు కావడంతో బురదమయంగా మారయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మట్టి రోడ్లు గుంతలమయంగా మారి పలు చోట్ల భారీ గుంతలు ఉండడంతో వాహనాలు మట్టిలో కూరుకుపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. –ఎల్‌బీనగర్‌


భవాన్‌ ఎన్‌క్లేవ్‌ కాలనీలో..

సనాతన ధర్మం విశిష్టతను పిల్లలకు నేర్పించాలి


చిన్నారులతో చైర్మన్‌ రమేష్‌

మలక్‌పేట: చిన్ననాటి నుంచే పిల్లలకు సనాతన ధర్మం విశిష్టతను నేర్పించాలని మలక్‌పేట హరిహర క్షేత్రం ఫౌండర్‌ ట్రస్టీ, చైర్మన్‌ సూగూరు రమేష్‌ అన్నారు. దయానంద్‌నగర్‌లోని ఆలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'కళావైభవం సాంస్కృతిక కార్యక్రమం' మొదటి వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల గొప్పతనాన్ని చాటి చెప్పాలన్నారు. ప్రతీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు శిక్షణ ఉంటుందని, పిల్లలకు శ్లోకాలు, భజనలు, పాటలు నేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బి.పారిజాతరెడ్డి, కే. గాయత్రిశర్మ, మధుసూదన్‌ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'మూసీ పరీవాహక కాలనీవాసులను అప్రమత్తం చేశాం'

చాదర్‌ఘాట్‌: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మూసీ పరీవాహక ప్రాంతాల కాలనీవాసులను అప్రమత్తం చేశామని మలక్‌పేట సర్కిల్‌–6 డీసీ జయంత్‌ తెలిపారు. సోమవారం మూసీ వెంబడి ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకొని కాలనీవాసులకు హెచ్చరికలు జారీ చేస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేశామని తెలిపారు. కాలనీ అధ్యక్షులు కూడా కాలనీవాసులను అప్రమత్తం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


జయంత్‌, మలక్‌పేట డీసీ

తెలంగాణలో తెలుగు భాషాభివృద్ధికి కృషి

చాదర్‌ఘాట్‌: తెలంగాణలో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నామని చంద్రిక గ్రంథ మండలి సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్‌ ఎస్‌.విజయభాస్కర్‌, డాక్టర్‌ వేముల నారాయణ తెలిపారు. తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తమ సంస్థ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్థిక సమస్యలతో ఉన్న కవులు, రచయితల పుస్తకాలను తమ సంస్థ ద్వారా ప్రచురిస్తామని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త ఎస్‌వీ రామారావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్‌ గ్రహీత కె.శివారెడ్డి, నీలం సంజీవరెడ్డి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్‌ సౌభాగ్యలక్ష్మిని వారు సన్మానించారు.


చంద్రిక గ్రంథ మండలి ఆధ్వర్యంలో ప్రముఖులను సన్మానిస్తున్న సంస్థ నిర్వాహకులు

అసాంఘిక కార్యకలాపాలు.. అడ్డుకుంటే మేలు!


చెట్ల కింద గంజాయి మత్తులో యువత

హస్తినాపురం: పార్కులు, చెరువులు, నిర్మానుష్య ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయని ఆయా ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వనస్థలిపురం పోలీస్‌ స్టేషన్‌ పరిధిలోని అనేక ప్రాంతాల్లో పేకాట ఆడే వారు, రేషన్‌ బియ్యం తరలించే వారు, స్పాసెంటర్లపై ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేసి పట్టుకుంటే తప్ప స్థానికంగా ఉన్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్‌బీనగర్‌, మహేశ్వరం జోన్ల ఎస్‌ఓటీ పోలీసులు ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారో నిఘాపెట్టి వారిపై దాడులు చేసి నిందితులను పట్టుకుంటున్నా స్థానికంగా ఉన్న పోలీసులు ఎందుకు వారిని పట్టుకోవడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్మానుష్య ప్రదేశాలు, పార్కులలో మద్యం, గంజాయి తాగుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి అంసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

శుభాకాంక్షలు

లింగోజిగూడ: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్‌ కుమార్‌గౌడ్‌ను సోమవారం లింగోజిగూడ కార్పొరేటర్‌ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌గౌడ్‌, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌, నరేందర్‌ పాల్గొన్నారు.

- తెలంగాణ ప్రదేశ్‌ కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేశ్‌కుమార్‌ గౌడ్‌ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గారపు శరత్‌చంద్ర, సతీషగౌడ్‌, అశోక్‌ పాల్గొన్నారు.


మహేష్‌కుమార్‌ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రాజశేఖర్‌రెడ్డి

ఈఎస్‌ఐలో మందుల కొరతను నివారించండి


ఈఎస్‌ఐ రాష్ట్ర వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ముషీరాబాద్‌: ఈఎస్‌ఐ ఆస్పత్రులు, డిస్పెన్సరీల్లో తీవ్రమైన మందుల కొరత ఉందని దీనిని వెంటనే నివారించాలని సీపీఎం గ్రేటర్‌ హైదరాబాద్‌ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈఎస్‌ఐ రాష్ట్ర వైద్యాధికారి డా. అనితను కలిసి మెమోరాండమ్‌ సమర్పించారు. ఈఎస్‌ఐ డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం లేదన్నారు. వెంటనే వీటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్‌/ వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాట రూ. 20, వంకాయ రూ. 45, బెండ రూ. 45, పచ్చిమిర్చి రూ. 18–35, కాకర రూ. 38, బీర రూ. 50, క్యాబేజి రూ. 15, ఫ్రెంచి బీన్స్‌ రూ. 85, క్యారెట్‌ రూ. 55, దొండ రూ. 35–50, చిక్కుడు రూ. 95, గోకర రూ. 43, బీట్‌ రూట్‌ రూ. 23, క్యాప్సికం రూ. 60, ఆలు రూ. 37, దోస రూ. 23, సొర రూ. 19, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 54, చామగడ్డ రూ. 45. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

ఎంపీకి ఆహ్వానం



మన్సూరాబాద్‌: గణపతి నవరాత్రి ఉత్సవాలకు రావాలని నాగోలు డివిజన్‌ పరిధి రాక్‌టౌన్‌ రెసిడెన్స్‌ వెల్ఫేర్‌ సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్‌ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలి సి ఆహ్వానించారు. ఎంపీని కలిసిన వారిలో సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, సంపత్‌కుమార్‌, రాంచంద్రారెడ్డి, సుదర్శన్‌చారి పాల్గొన్నారు.

చిన్నారిని ఢీకొట్టిన కారు.. స్వల్ప గాయాలు

లింగోజిగూడ: రోడ్డుపై ఆడుకుంటున్న ఓ చిన్నారిని కారు ఢీకొట్టిన ఘటన హయత్‌నగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. హయత్‌నగర్‌ వీరభద్ర కాలనీ నివాసముండే ధనుంజయ కుమారుడు ఆయాన్స్‌(02) సోమవారం రోడ్డుపై ఆడుకుంటుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో తల, పెదవులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్‌

హస్తినాపురం: పేకాట రాయుళ్లను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు దాడిచేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వనస్థలిపురం పోలీసులకు అప్పగించారు.

భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణం వేగవంతం


తాపీ మేస్త్రీలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

లింగోజిగూడ: సిమెంట్‌ రంగంలో తిరుగులేని సంస్థగా భారతి సిమెంట్‌ ఎదిగిందని, భారతి అల్ట్రాఫాస్ట్‌ సిమెంట్‌తో నిర్మాణాలు వేగవంతంగా జరుగుతాయని సంస్థ టెక్నికల్‌ ఇంజినీర్‌ బద్రీ తెలిపారు.నాగోలులోని శ్రీసాయి దివ్యస్టీల్‌, సిమెంట్‌ ట్రేడర్స్‌ వద్ద సోమవారం తాపీ మేస్త్రీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అల్ట్రాఫాస్ట్‌ ప్రధానంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణానికి సరైన ఎంపిక అని తెలిపారు.అల్ట్రాఫాస్ట్‌ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తున్నామని, స్లాబ్‌ల నిర్మాణ సమయంలో నిపుణులైన ఇంజినీర్లు నిర్మాణం వద్దకే వచ్చి సహాయ పడుతారన్నారు. అనంతరం తాపీ మేస్త్రీలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్‌ వెంకటేష్‌, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో వసతులు కల్పిస్తా

ఎల్‌బీనగర్‌: డివిజన్‌ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తానని బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు.డివిజన్‌ పరిధిలోని టీచర్స్‌ కాలనీ ఫేజ్‌–1లో నూతన రోడ్ల పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం జీహెచ్‌ఎంసీ డీఈ దామోదర్‌ రావు, కాలనీవాసులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. కాలనీలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తే సమస్యలు తలెత్తవన్నారు. కార్పొరేటర్‌ వెంట ఏఈ నరేందర్‌, తేజ, కాలనీ సభ్యులు కొండల్‌రెడ్డి ఉన్నారు.


కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్‌ లచ్చిరెడ్డి

అభివృద్ధికి నిధులు తీసుకురండి

కాంగ్రెస్‌ నేతలకు ఎమ్మెల్యే సబితారెడ్డి సవాల్‌

పహాడీషరీఫ్‌: తాను శంకుస్థాపన చేసి పూర్తి చేసిన పనుల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు.. చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకున్న ఎస్‌డీఎఫ్‌ నిధులను విడుదల చేయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి సవాల్‌ విసిరారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో సోమవారం ఆమె 128 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జల్‌పల్లిలో ఇటీవల తాను పూర్తి చేసిన సీసీ రోడ్డు వద్ద కాంగ్రెస్‌ నాయకులు ఫొటోలు దిగుతూ వారే అభివృద్ధి చేశామనేలా ఫోజులిచ్చారన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ రూ.270 కోట్లు మంజూరు చేస్తే.. ప్రభుత్వం మారిన వెంటనే సీఎం రేవంత్‌ రెడ్డి ఆ నిధులను వెనక్కి తీసుకున్నారన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీ, నాలాలు, వంతెనల కోసం కేసీఆర్‌ మంజూరు చేసిన దాదాపు రూ.10 వేల కోట్లను వెనక్కి తీసుకున్న ఘనత రేవంత్‌ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. పేదలు నివాసం ఉండే జల్‌పల్లి మున్సిపాలిటీకి రూ.100 కోట్లు మంజూరు చేసిన తక్కువే అవుతుందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్‌ నాయకులు నిధులు తీసుకొచ్చి ఎన్ని ఫొటోలకై నా ఫోజులిచ్చుకోవాలని సలహా ఇచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ లబ్ధిదారులకు రూ.లక్ష సాయంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఎప్పుడు తులం బంగారం అమలు చేసినా ప్రస్తుతం చెక్కులు తీసుకుంటున్న వారికి కూడా ఇవ్వాలన్నారు. బాలాపూర్‌ తహసీల్దార్‌ ఇందిరా, జల్‌పల్లి చైర్మన్‌ అబ్దుల్లా సాది, కౌన్సిలర్లు పల్లపు శంకర్‌, డిప్యూటీ తహసీల్దార్‌ మణిపాల్‌రెడ్డి, ఆర్‌ఐ జమీల్‌, నాయకులు జనార్దన్‌, షేక్‌ అఫ్జల్‌, కొండల్‌యాదవ్‌, ఆంజనేయులు, యాహ్యా, దస్తగిర్‌, బర్కత్‌అలీ పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మూసారంబాగ్‌లో కార్పొరేటర్‌ పర్యటన


ట్రీ కట్టింగ్‌ పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్‌ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: మూసారంబాగ్‌ కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి సోమవారం హార్టికల్చర్‌, విద్యుత్‌, పోలీసు శాఖ అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. స్థానిక సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో డివిజన్‌ పరిధిలో చేపట్టిన ట్రీ కట్టింగ్‌ పనులు పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ..ఊరేగింపులో వినాయక విగ్రహాలకు చెట్ల కొమ్మలు అడ్డురాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూబీడీ మేనేజర్‌ కృష్ణ, లైన్‌మెన్‌ లలిత్‌, పోలీసులు రాజు, చాంద్‌, స్థానికులు ఉన్నారు.

ఉత్సాహంగా గ్రాండ్‌ పేరెంట్స్‌ డే


వేడుకలలో పాల్గొన్న గ్రాండ్‌ పేరెంట్స్‌, విద్యార్థులు

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్‌ వెంకటరమణకాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం గ్రాండ్‌ పేరెంట్స్‌ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు ఆటాపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి తమ పెద్దల పట్ల గౌరవ భావంతో ఉండాలని, వృద్ధాప్యంలో వారితో ప్రేమతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ స్రవంతి, డీన్‌ కుముదవల్లి, డీఐ దయాకర్‌ పాల్గొన్నారు.

ప్రజావాణిలో 4 ఫిర్యాదులు


ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ తిప్పర్తి యాదయ్య

లింగోజిగూడ: హయత్‌నగర్‌ సర్కిల్‌ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో టౌన్‌ ప్లానింగ్‌పై రెండు, శానిటేషన్‌పై ఒక ఫిర్యాదు వచ్చినట్లు సర్కిల్‌ డీసీ తిప్పర్తి యాదయ్య తెలిపారు. ఎల్‌బీనగర్‌ సర్కిల్‌ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో టౌన్‌ ప్లానింగ్‌పై ఒక ఫిర్యాదు అందినట్లు సర్కిల్‌ డీసీ సేవా ఇస్లావత్‌ తెలిపారు.

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

మంత్రాల చెరువును పరిశీలించిన మేయర్‌ దుర్గ

మీర్‌పేట: భక్తులకు ఇబ్బందులు లేకుండా గణేశ్‌ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మీర్‌పేట కార్పొరేషన్‌ మేయర్‌ ఎం.దుర్గాదీప్‌లాల్‌ చౌహాన్‌ తెలిపారు. సోమవారం భాగ్యనగర్‌ గణేశ్‌ ఉత్సవ సమితి సభ్యులతో కలిసి మీర్‌పేట మంత్రాల చెరువు వద్ద నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన క్రేన్‌ను మేయర్‌ పరిశీలించారు. మేయర్‌ మాట్లాడుతూ.. నిమజ్జనం సందర్భంగా చెరువు వద్ద లైటింగ్‌ ఏర్పాటు చేయడంతో పాటు గణనాథులతో వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం నిమజ్జనానికి వచ్చిన చిన్న గణపయ్యను మేయర్‌ చేతుల మీదుగా నిమజ్జనం చేశారు. కమిషనర్‌ జ్ఞానేశ్వర్‌, ఇన్‌స్పెక్టర్‌ నాగరాజు, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్‌, కార్పొరేటర్లు కరుణానిధి, రవినాయక్‌, వర్క్‌ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఏకదంతా.. నువ్వే లోకమంతా!


గణనాథుడికి పూజలు నిర్వహించిన ఏసీపీ కృష్ణయ్య


రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న సరూర్‌నగర్‌ కార్పొరేటర్‌ ఆకుల శ్రీవాణి అంజన్‌కుమార్‌

ఎల్‌బీనగర్‌, మలక్‌పేట నియోజకవర్గాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్యలకు నిత్య పూజలు కొనసాగుతున్నాయి. పలు కాలనీ, బస్తీల్లో సంక్షేమ సంఘాల నాయకులు, యువకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలను ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా మండపాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.

–ఎల్‌బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం


గణనాథుడిని దర్శించుకున్న నల్లగొండ గద్దర్‌, విజయ్‌కాంత్‌, భరత్‌


శాలివాహననగర్‌ జై గణేష్‌ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..


యాంటీ డ్రగ్స్‌ పోలీసు గణపతికి పూజలు చేస్తున్న కానిస్టేబుల్‌ కుటుంబ సభ్యులు

